క్లుప్తంగా

చింతమనేని ఆగడాలను ప్రభుత్వం నియంత్రించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు

కొవ్వూరు: ఏలూరు 'సాక్షి' కార్యాలయంపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకరరావు, అతని అనుచరులు దాడి చేసి సామగ్రిని ధ్వంసం చేయడం అమానుషమని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. పట్టణంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పత్రికా స్వేచ్ఛను దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే వ్యవహరించడం బాధాకరం అన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రతికా కార్యాలయాలపైకి రౌడీ మూకలను తీసుకెళ్లి దాడులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ఈ ఘటనకు పాల్పడిన దోషులపై ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడు బాబూరావు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి గంధం శేషసాయి, నాయకుడు ముదునూరి నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు పాల్గొన్నారు.

పోలీసుల సమయస్ఫూర్తి

కొవ్వూరు: గామన్ ఇండియా బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని నైట్ బీట్ పోలీసుల సహకారంతో సకాలంలో రక్షించగలిగామని పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు.ఏ లూరు జిల్లా ఉంగుటూరుకి చెందిన నెక్కంటి వెంకటేశ్వరరావు (57) తన బంధువులకు వీడియో కాల్ చేసి తాను గోదావరిలో దూకి చనిపోతున్నట్లు ఫోన్ చేశారు. దీంతో ఆయన గోకవరంలో ఉంటున్న ఆయన బంధువు 112కు కాల్ చేశారు. రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీసులు నైట్ బీట్‌లో ఉన్న పోలీసులను అప్రమత్తం చేశారు. వెంకటేశ్వరరావు దూకడానికి ప్రయత్నించిన ప్రదేశం రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉంది. ముందుగా వ్యక్తి ప్రాణాలు కాపాడడం కోసం అతడిని మాటల్లో పెట్టి, ఫోన్ నంబర్‌కి వచ్చిన లోకేషన్ ఆధారంగా అతడిని అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు.వెంకటేశ్వరరావును అతడి బంధువులకు అప్పగించామన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి వనిత పరామర్శ

ద్వారకాతిరుమల: మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ కార్యకర్తల కుటుంబాలను మాజీ హోం మంత్రి, ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత బుధవారం పరామర్శించారు. తిరుమలంపాలెంలో సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్ తండ్రి అబ్రహాం, సూర్యచంద్రరావుపేటలో చింతపల్లి వీరాంజనేయులు తండ్రి, మలసానికుంటలో కొండేపూడి గంగరాజు, దొరసానిపాడులో పోలుబోయిన సురేష్, అలాగే మట్టా వెంకట్రావు తండ్రి, కొమ్మరలో కేవీఆర్ తండ్రి, కోడిగుడెంలో రాజులపాటి మంగారావు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో వనిత బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తొలుత మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తిరుమలంపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న అద్దంకి లక్ష్మణరావును పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పోల్కంపల్లి అనీల్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు, చెలికాని బుల్లియ్య, దాసరి రాంబాబు, మల్లెపూడి నాగమణి, భోగరాజు సాయికృష్ణ, గుర్రాల లక్ష్మణ్, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, షేక్ మస్తాన్ భాషా, దాకారపు అగ్గియ్య, దొప్పసాని రాంబాబు, లక్కాబత్తుల సిద్ధిరాజు, మద్దిపాటి చిన్న సోమేశ్వరరావు, డిజే రాజు, చిలకా సతీష్, జానీ, దొప్పసాని రాధాకృష్ణ, కొడుదుల ప్రసాద్, ఆకుర్తి సత్యన్నారాయణ, అబ్బులు, గ్రంధిపాముల వెంకటేశ్వరరావు, పులపాకుల ఏసు, భీమడోలు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్ అభ్యంతరాల పరిష్కారం

రాజమహేంద్రవరం సిటీ: రుడా పరిధిలోని కొవ్వూరు పురపాలక సంఘం మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించినట్టు రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, వైస్ చైర్మన్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం స్థానిక రుడా కార్యాలయంలో కొవ్వూరు పురపాలక సంఘానికి చెందిన డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్‌పై వచ్చిన అభ్యంతరాలపై సమీక్ష నిర్వహించారు. గతంలో ప్రచురించిన కొవ్వూరు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్‌పై వచ్చిన అభ్యంతరాలపై క్షుణ్ణంగా చర్చించారు. కేతన్ గార్గ్ మాట్లాడుతూ వచ్చే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేలా ల్యాండ్ యూజ్ ప్రతిపాదనలు తయారుచేయాలన్నారు. సమావేశంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, రుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవీఎస్ఎన్ మూర్తి, ప్లానింగ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నాగేశ్వరి (578) జాన్‌బాబు (571) సత్యదేవ్ (590) సుమాంజలి (588) షేక్ బుస్రా (580) షేక్ తరీఫా (574) బిందు షాలిని (583) హమేరా తస్నీమ్ (582) నవ్యవేణి (579) ఎస్ఎస్ వర్మ (577) దుర్గాప్రసాద్ (577) ఎస్‌కే అమీర్ (574) తనూష (582) కావేరి (579) పద్మనాగసాయి (571)

పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి

పెరవలి: పదవ తరగతి పరీక్షా ఫలితాలు బుధవారం విడుదల కావడంతో పెరవలి మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 73 శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ స్వరూప్ తెలిపారు. మల్లేశ్వరం ఉన్నత పాఠశాలకు చెందిన వేమన నాగేశ్వరి 578 మార్కులతో మండల ప్రథమస్థానం, పిట్టల వేమవరం ఉన్నత పాఠశాల విద్యార్థి సాకా జాన్‌బాబు 571 మార్కులతో ద్వితీయ స్థానం, ముక్కామలకు చెందిన వీరవల్లి కావ్య 570 మార్కులతో తృతీయ స్థానం సాధించారని తెలిపారు. పెరవలి మండలంలో 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 438 మంది పరీక్షలు రాయగా ఇందులో 319 మంది ఉత్తీర్ణులయ్యారు. 119 మంది విద్యార్థులు ఫెయిలయ్యారని వివరించారు. పెరవలి మండలం నుంచి 10వ తరగతి పరీక్షలు 684 మంది రాయగా అందులో 562 మంది ఉత్తీర్ణత సాధించడంతో 82 శాతంగా ఉత్తీర్ణత నమోదైందని అధికారులు తెలిపారు.

తాళ్లపూడి మండలంలో 93 శాతం ఉత్తీర్ణత

తాళ్లపూడి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో సీహెచ్ బాలామణి, ఎంఈవో 2 సీహెచ్ నెహ్రూజీ తెలిపారు. 6 ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 447 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 409 మంది ఉతీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్‌బుస్రా 580 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, అన్నదేవరపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ తరీఫా 574 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్టు ఎంఈవో తెలిపారు.

తాళ్లపూడి మండలంలో..

తాళ్లపూడి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో సీహెచ్ బాలామణి, ఎంఈవో 2 సీహెచ్ నెహ్రూజీ తెలిపారు. 6 ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 447 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 409 మంది ఉత్తీర్ణులవడంతో 92 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థి సిరిగినీటి సత్యదేవ్ 590 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించినట్టు ఎంఈవో తెలిపారు. ఈ స్కూల్ నుంచే రెండవ స్థానంలో చెరుకు సుమాంజలి 588 మార్కులు సాధించారు. 550 మార్కులు పైబడి 20 మంది విద్యార్థులు సాధించారని కరస్పాండెంట్ వీవీ అనీష్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్‌బుస్రా 580 మార్కులతో మండల ప్రథమస్థానం సాధించినట్టు తెలిపారు. అన్నదేవరపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ తరీఫా 574 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించినట్టు ఎంఈవో తెలిపారు.



తాళ్లపూడిలో విద్యార్థులను అభినందిస్తున్న మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ వీవీ అనీష్

టెన్త్ పరీక్షా ఫలితాల్లో ఎలైట్ విజయభేరి

నల్లజర్ల: టెన్త్ పరీక్షా ఫలితాల్లో దూబచర్ల ఎలైట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చినట్టు ప్రిన్సిపాల్ కలగర శ్రీలక్ష్మి తెలిపారు.140 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 134 మంది ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. ప్రతిభచూపిన వారిలో కె.బిందుషాలిని 600 మార్కులకు 583 సాధించి స్కూలు ప్రథమ స్థానంలో నిలిచిందని, హమేరా తస్నీమ్ 582 మార్కులతో ద్వితీయ స్థానం, ,కె.నవ్యవేణి 579 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్టు చెప్పారు. 36 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎలైట్ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది.

వేలివెన్ను అన్నపూర్ణ విద్యార్థుల ప్రతిభ

ఉండ్రాజవరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వేలివెన్ను అన్నపూర్ణ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అన్నపూర్ణ విద్యాసంస్థల డైరక్టర్ నందిగం భాస్కర రామయ్య బుధవారం తెలిపారు. పరీక్షలకు హాజరైన 165 మంది విద్యార్థుల్లో 600 మార్కులకు టి.ప్రియాంక ప్రియదర్శిని 593, ఎం.శ్రీలాస్య 589, ఎస్.గాయత్రి ప్రియ 588, వీఎస్ వెంకటస్వాతిక్ 588, కె.తేజశ్రీ 585, ఎం.సువర్ణ శ్రీ 583, కె.ప్రజ్ఞ 582 మార్కులు సాధించారన్నారు. 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 30 మంది, 500 పైగా సాధించిన విద్యార్థులు 81 మంది సాధించారని తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ నందిగం వెంకట సీతారామయ్య, అల్లూరి శ్రీనివాస్ అభినందించారు.

చాగల్లు మండలంలో 68.86 శాతం ఉత్తీర్ణత

చాగల్లు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 68.86 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 440 మంది పరీక్షలకు హాజరు కాగా 303 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో యు.గురునాథం తెలిపారు. చాగల్లు, బ్రాహ్మణగూడెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు తాళాబత్తు ఎస్ఎస్ వర్మ, ఎస్.దుర్గాప్రసాద్ 577 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో, చాగల్లు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కెఆర్ఎస్ఎస్ మణికంఠ 573 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని ఎంఈవో తెలిపారు.



వేలివెన్ను అన్నపూర్ణ పాఠశాలలో విద్యార్థులతో సంస్థ డైరెక్టర్ భాస్కరరామయ్య

నిడదవోలు మండలంలో 82.89 శాతం ఉత్తీర్ణత

నిడదవోలు రూరల్: పది పరీక్ష ఫలితాల్లో నిడదవోలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1,192 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 1,052 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కేఎస్‌వీ గణేష్ బుధవారం తెలిపారు. కోరుమామిడి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్‌కే అమిర్ (574) మార్కులు సాధించాడు.

పది ఫలితాల్లో విజయభేరి

నిడదవోలు రూరల్: పది ఫలితాల్లో నిడదవోలులోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులు టి.దివ్య జ్యోతి (591), పి.తనూజ శ్రీవల్లి (587), ఎన్.హిమబిందు కావ్యశ్రీ (587), జి.లక్ష్మిసృజన (584), ఎ.సాయిశ్రీరామ్ (582), ఎం.గాయిత్రిదేవి (579), బీహెచ్ఎస్ లక్ష్మి అనూష(575), ముప్పిడి ఇందు (574) మార్కులు సాధించారు.

బాలికల హవా

దేవరపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలను బాలికలు కైవసం చేసుకున్నారు. యర్నగూడెంలోని బొల్లిన గంగరాజు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని త్యాజంపూడికి చెందిన ఎం. తనూజ 582 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలవగా, దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని ఎస్‌కే కమర్తాజ్ (580), చిన్నాయగూడెం జెడ్పీ హైస్కూలు విద్యార్థిని కాపా హడాసా (580) మార్కులతో ద్వితీయస్థానం సాధించారు. యాదవోలు జెడ్పీ హైస్కూలు విద్యార్థి తుమ్మల మంగ మహేష్(579) మార్కులతో తృతీయ స్థానం సాధించినట్టు మండల విద్యాశాఖ అధికారులు . తిరుమలదాస్, కెఆర్ఎస్‌వీవీ అప్పారావు తెలిపారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నల్లజర్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. కె.తేజస్విని (575), వై.జయప్రకాష్ (574), టి.అలేఖ్య(561), సీహెచ్ శిరీష (553), సీహెచ్.మెర్సీ (552), పి.దేవిప్రియ (549), కె.గిరిసుబ్రహ్మణ్యం (540), జి.లిఖిత (540), యస్.యామినీ ఉన్నారు. వీరిని ఎంఈఓ-1 వై.సత్యనారాయణ, ఎంఈఓ-2 భగవతి శాలువాలతో సత్కరించారు.

రెండు చోట్ల నూరుశాతం ఫలితాలు

కొవ్వూరు: మండల వ్యాప్తంగా ఉన్న 14 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ధర్మవరం జెడ్పీ హైస్కూలు, బీసీ వెల్ఫేర్ బాలుర హైస్కూలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. పట్టణంలో మునిసిపల్ హైస్కూలుకి చెందిన గుర్రం దేవిక 580 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. దొమ్మేరు హైస్కూలుకి చెందిన బి.గీతిక 575 మార్కులతో ద్వితీయ, ఐ.పంగిడి హైస్కూలుకి చెందిన కె.బాల నాగసాయి యశ్వంత్ 568 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో వి.తేజ సుమ శ్రీ 596, వి.శిరిషా 595, సీహెచ్ వేద 594 మార్కులు సాధించారు.

ఉండ్రాజవరం మండలంలో..

ఉండ్రాజవరం: మండలంలోని 8 ఉన్నత పాఠశాల నుంచి 460 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 308 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో సీహెచ్. సక్సేనా రాజు బుధవారం తెలి పారు. సూర్యారావుపాలెం ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.నవ్య శ్రీ పద్మ నాగ సాయి అత్యధికంగా 571 మార్కులు సాధించగా, సత్యవాడ ఉన్నత పాఠశాలకు చెందిన కె.కుసుమ 560 , సూర్యారావుపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.సూర్యప్రకాష్ 556 మార్కులు సాధించారు.

పదిలో టౌన్ ఫస్ట్ కావేరి

నిడదవోలు: పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అమరపురి కావేరి (579) మార్కులు సాధించిన టౌన్, మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. పాఠశాలలో కె. జాహ్నవి (560) ద్వితీయ స్థానం, ఆర్.భార్గవి (554) మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించారు.

గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి

- మాజీ మంత్రి తానేటి వనిత డిమాండ్
- కృష్ణంపాలెం వద్ద ధాన్యం రాశుల పరిశీలన

దేవరపల్లి: రైతుల వద్ద ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, నియోజకవర్గ సమన్వయకర్త తానేటి వనిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కృష్ణంపాలెం వద్ద రోడ్డుపై ధాన్యం రాశులను బుధవారం పార్టీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఆమెకు మొరపెట్టుకున్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయడంలేదని రైతులు వాపోయారు. ఆరబెట్టిన ధాన్యం మిల్లుకు తరలిద్దామంటే గోనె సంచుల కొరత ఎక్కువగా ఉందని తెలిపారు. తేమ శాతం నిబంధనలతో మిల్లర్లు ఇబ్బంది పెడుతూ, మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. దీంతో దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నట్టు రైతులు వివరించారు. గత ప్రభుత్వంలో నిబంధనలను పక్కనపెట్టి, తేమ శాతం ఎక్కువ ఉన్నప్పటికీ గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి, రవాణా చార్జీలు, కూలీల ఖర్చులు చెల్లించారని రైతులు గుర్తుచేశారు. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు తెలిపారు. 126 వగడం కొనుగోలుకు మిల్లర్లు ముందుకు రావడం లేదని వాపోయారు. గ్రామంలో సుమారు 600 ఎకరాల్లో వరి పంట వేసినట్టు చెప్పారు. సుమారు 20 రోజుల నుంచి రోడ్లపైనే ధాన్యం ఎండిపోతుందని, అకాల వర్షం వస్తే ధాన్యం తడిచి రంగు మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వనిత మాట్లాడుతూ, నియోజకవర్గంలో ధాన్యం రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, సక్రమంగా కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. గోనె సంచులూ సరఫరా చేయకపోవడం విచారకరమన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేశారని, రైతులకు పెట్టుబడి సాయం అందజేసినట్టు గుర్తుచేశారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, కడలి హైమావతి, ఎంపీటీసీ సభ్యు లు సత్తి జగదీశ్వరరెడ్డి, గడా రాంబాబు, సత్తి సాయిఈశ్వరరెడ్డి, సాలి వేణు, కాకులపాటి శ్రీనివాస్ ఉన్నాన్నారు.



కృష్ణంపాలెం వద్ద ధాన్యం రాశులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి వనిత, నాయకులు

ఉగ్రదాడి సహించరానిది

నిడదవోలు: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘోర ఉగ్రదాడి ఎంతమాత్రం సహించరానిదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు సంతాప సూచికంగా స్థానిక జనసేన కార్యాలయం వద్ద పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పార్టీ జెండా అవనతంచేశారు. అనంతరం గణేష్‌చౌక్ సెంటర్ నుంచి గణపతి జంక్షన్ వరకు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, పట్టణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్, బండి సత్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

దేవరపల్లి: దుద్దుకూరు, గౌరీపట్నం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం సాయంత్రం తహసీల్దార్ ఎం. శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఈసీ కిట్ల నాణ్యత, కాల పరిమితిని పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

ఉండ్రాజవరం: వేలివెన్నులో పేకాడుతున్న ఐదుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుంచి రూ. 24వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

నేరాల నియంత్రణకు చర్యలు

దేవరపల్లి: స్థానిక నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను తయారు చేస్తున్నట్టు సీఐ బి.నాగేశ్వర్ నాయక్ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని దేవరపల్లిలో ప్రధార రహదారి, డైమండ్ జంక్షన్, బస్టాండ్ వద్ద సుమారు వంద సీసీ కెమేరాలను ఏర్పాటు చేసినట్టు అయన తెలిపారు. దాతలు, గ్రామస్తులు, దుకాణదారులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఒక దాత డ్రోన్ కెమెరాను సమకూర్చారని, దీనిని రాత్రి సమయంలో ఉపయోగిస్తున్నట్టు ఆయన వివరించారు. నేరస్తుల్లో సీసీ కెమేరాలు, డ్రోన్ వల్ల భయం పుడుతుందని, దీని ద్వారా నేరాలు జరగవని ఆయన తెలిపారు. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. ప్రజలు గ్రామం విడిచి దూర ప్రాంతాలకు వెళ్లినప్పుడు పోలీసులకు తెలియజేయాలని కోరారు. దేవరపల్లిలో 50, దుద్దుకూరులో 15, గౌరీపట్నంలో 20, యాదవోలులో 30 కెమేరాలు ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు వచ్చినట్టు ఆయన తెలిపారు. చిన్నాయగూడెంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రైతులతో మాట్లాడుతున్నట్టు ఆయన చెప్పారు. జిల్లాలోనే కాదు రాష్ట్రంలో మొదటిసారి ఎక్కడ లేని విధంగా దేవరపల్లి, గోపాలపురం మండలాల్లో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 12, గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.